ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
నల్లగొండ- సూర్యాపేట
యాదాద్రి భువనగిరి
NALGONDA - SURYAPET
yADADRI BHUVANAGIRI
గురువారం, 09 జనవరి 2025



# గోవింద నామ స్మరణతో సాగిన శోభాయాత్ర

-కన్నుల విందుగా ఎదురుకోల్లు మహోత్సవం
-రుక్మిణి సత్యభామ సమేతుడై వెంచ్చేసిన స్వామి.
-గరుడ వాహనంపై ఊరేగిన పురుషోత్తముడు.
-విద్యుత్ కాంతులతో విరజిల్లిన పురవీధులు
-భజనలతో భక్తుల్ని అలరింపజేసిన అన్నమయ్య భజన మండలి
-భక్తిశ్రద్ధలతో సాగిన శోభాయాత్ర

హుజూర్ నగర్ జనవరి 08 (ప్రజా జ్యోతి)
హుజూర్నగర్ పట్టణంలో అతి పురాతనమై భక్తుల కొంగుబంగారమై విలసిల్లుతున్న శ్రీ వేణుగోపాల సీతారామచంద్ర స్వామి వారి దేవాలయంలో ధనుర్మాసం సందర్భంగా బుధవారం గోవింద నామ స్మరణతో మిగతా 5లో..






# వడివడిగా అడుగులు

## బ్రిడ్జి నిర్మాణంతో తీరనున్న కోడూరు , సంగేం ప్రజల కష్టాలు

శరవేగంగా కోడూరు, సంగేం బ్రిడ్జి నిర్మాణ పనులు..
సంతోషంలో ప్రజలు
సాకారం కానున్న ఎమ్మెల్యే కళ
ఎమ్మెల్యే పనితీరుపై మండల ప్రజల ప్రశంసలు



తుంగతుర్తి, జనవరి 8, (ప్రజాజ్యోతి)
తెలంగాణ మలిదశ ఉద్యమ ఉద్యమ సమయంలో ఈ ప్రాంతాలను కలియ తిరిగిన నాటి ఉద్యమ నాయకులు మందుల సామెల్ ఈ ప్రాంత ప్రజల కష్టాలను కళ్లారా చూసిన వ్యక్తి. కాంగ్రెస్ పార్టీ ఎమ్మెల్యే టికెట్ కేటాయించడంతో ఎన్నికల సమయంలో ప్రచారంలో భాగంగా నేను ఎమ్మెల్యేగా ఎన్నిక కాగానే ముందుగా తిమ్మాపురం నుండి కోడూరు,కొమ్మాల, సంగెం మీదుగా నూతనకల్ వరకు డబల్ రోడ్డు వేయిఁస్తానని ఈ ప్రాంత ప్రజలకు నాడు హామీ ఇచ్చిందే తడువుగా ఈ ప్రాంత ప్రజలు పొల్లు.. పొల్లు.. నుజ్జు..నుజ్జుగా వేసిన ఓట్లతో భారీ మెజార్టీతో గెలుపొందారు. అంతే వేగంగా రాష్ట్ర ప్రభుత్వ ఆశీస్సులతో, రోడ్లు భవనాల శాఖ మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, భారీ నీటిపారుదల శాఖ మంత్రి సహకారంతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి దృష్టికి తీసుకువెళ్లి మంజూరు చేయించుకోవడం అదేవిధంగా మిగతా 5లో..

ఎన్నో సంవత్సరాలుగా ఇబ్బందులు ఎదుర్కొంటున్న కోడూరు-సంగెం గ్రామాల ప్రజలు, ప్రయాణికుల కష్టాలు త్వరలో తీరని ఉన్నాయనే చెప్పాలి.వానకాలం వచ్చిందంటే చాలు ఆ గ్రామాల ప్రజలు వాగు దాటాలంటేనే భయపడేవారు. వాగు పై బిక్కుబిక్కుమంటూ ప్రయాణం సాగించేవారు. సంగెం-కోడూరు గ్రామాల మధ్య బంధం వాగు ఉంది. దీంతో ఆ గ్రామాల ప్రజలు ఇతర ప్రాంతాలకు వెళ్లాలంటే నానా ఇబ్బందులు పడేవారు. వాగులో ప్రమాదవశాత్తు పలువురు గల్లంతైన సంఘటనలు సైతం ఉన్నాయిఋ

# సర్పంచుల పెండింగ్ బిల్లుల కోసం ప్రాణ త్యాగానికైనా సిద్ధం

- పెండింగ్ బిల్లులు చెల్లించాకే ఎన్నికలకు వెళ్లాలి
- బిల్లులు చెల్లించకుంటే ఎన్నికలను అడ్డుకొని తీరుతామని హెచ్చరిక
- స్థానిక సంస్థల అసిస్టెంట్ కమీషనర్ అశోక్ కుమార్ కు వినతి పత్రం
- అసిస్టెంట్ కమిషనర్ కార్యాలయం ముందు నిరసన
- సర్పంచుల సంఘం జాక్ రాష్ట్ర అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ హెచ్చరిక



సంస్థాన్ నారాయణపురం, జనవరి 08, (ప్రజాజ్యోతి) :
సర్పంచులకు చెల్లించాల్సిన పెండింగ్ బిల్లులు ప్రభుత్వం చెల్లించకుంటే ప్రాణ త్యాగానికైనా సిద్ధమని తాజా మాజీ సర్పంచ్ ల సంఘం రాష్ట్ర జాయింట్ యాక్షన్ కమిటీ అధ్యక్షుడు సుర్వి యాదయ్య గౌడ్ ప్రభుత్వాన్ని హెచ్చరించారు. బుధవారం హైదరాబాదులో స్థానిక సంస్థల అసిస్టెంట్ కమిషనర్ అశోక్ కుమార్ కార్యాలయంలో పలువురు సర్పంచులు పెండింగ్ బిల్లులు చెల్లించాలని నిరసన తెలిపారు. అనంతరం అసిస్టెంట్ కమిషనర్ అశోక్ కుమార్ కు వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా సుర్వి యాదయ్య గౌడ్ మిగతా 2లో..

# సోలార్ పవర్ ప్లాంట్ల ఏర్పాటుకు 270 ఎకరాల కేటాయింపు

11 సైట్లలో ప్రభుత్వ భూమి గుర్తింపు
రెవెన్యూ, ఫారెస్ట్ అధికారుల తో తనిఖీ పూర్తి : కలెక్టర్ ఇలా త్రిపాఠి
2 లో





## ధరణి దరఖాస్తులను డ్రైవ్ మోడ్ లో పరిష్కరించాలి

సక్సేషన్, మ్యుటేషన్లకు పరిష్కారం చూపాలి
బోగస్ దరఖాస్తుల పై ప్రత్యేక దృష్టి కేంద్రకరించాలి
జిల్లా కలెక్టర్ ఇలా త్రిపాఠి
2 లో

ప్రజాజ్యోతి

గురువారం, 09 జనవరి 2025

## కోదాడలో ఏపూరీ సోమన్న ఆట,పాట

### హైదరాబాదులో జరిగే లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలంటూ విజ్ఞప్తి.

కోదాడ టౌన్ ,జనవరి 8 (ప్రజా జ్యోతి):
సూర్యాపేట జిల్లా కోదాడ పట్టణంలో ప్రజా గాయకుడు ఏపూరి సోమన్న పర్యటించారు. హుజూర్ నగర్ రోడ్డు లో ఉన్న వెంకటేశ్వర థియేటర్ వద్ద, ఎమ్మార్పీఎస్ మరియు అనుబంధ



సంఘాల ఆధ్వర్యంలో సమావేశం ఏర్పాటు చేశారు. ఫిబ్రవరి 7న జరగబోయే లక్ష డప్పుల కార్యక్రమం విజయవంతం చేయాలంటూ విజ్ఞప్తి చేశారు. అనంతరం కోదాడ పట్టణంలో ఉన్న దళిత వాడల్లో పర్యటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ... రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఒక్క మండలాల్లో తను పర్యటిస్తున్నట్లు తెలిపారు. ప్రతి ఒక్క మాదిగ బిడ్డ, ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని కోరుతున్నట్లు ఆయన తెలిపారు. మాదిగ ఉద్యోగస్తులైన, మాదిగ జర్నలిస్టులైన, మాదిగ ప్రజాప్రతినిధులైన ప్రతి ఒక్కరు లక్షలాదిగా తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఈ సందర్భంగా కోరారు.

## రూ.8 కోట్ల నుండి రూ.25 కోట్లకు చేరిన టర్నోవర్

### సహకార సంఘాల ద్వారా రైతులకు మేలు సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు

తుంగతుర్తి, జనవరి 8,(ప్రజా జ్యోతి)
సహకార సంఘాల అభివృద్ధికి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ఉమ్మడి నల్లగొండ జిల్లా డిసిసిబి, డిసిఎంఎస్ డైరెక్టర్, తుంగతుర్తి సింగిల్ సింగిల్ విండో చైర్మన్ గుడిపాటి సైదులు అన్నారు.బుధవారం తుంగతుర్తి మండల కేంద్రంలోని రైతు సేవ



సహకార సంఘం కార్యాలయంలో పాలకవర్గ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా సైదులు మాట్లాడుతూ.. రైతులకు వ్యవసాయమే ప్రధాన జీవనాధారమని, ఇలాంటి కీలకమైన రంగానికి సేవలందించడంలో పీఏసీఎస్ లదే ముఖ్య పాత్ర అని అన్నారు. రైతులు ఆర్థికంగా చితికిపోకుండా సహకార సంఘాలు ఎంతో తోడ్పాటును అందిస్తున్నాయని చెప్పారు. గతంలో రూ. 8 కోట్లు ఉన్న తుంగతుర్తి సొసైటీ టర్న్ ఓవర్ ను ఐదేళ్ల కాలంలో రూ. 25 కోట్లకు చేర్చినట్లు తెలిపారు. అందుకు సహకరించిన పాలకవర్గానికి,రైతులకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు రైతులకు రుణాలను ఇవ్వడమే కాకుండా వారిని ఆర్థికంగా అభివృద్ధి చేయడానికి కృషిచేస్తున్నామని పేర్కొన్నారు.సహకార సంఘాలను మరింత బలోపేతం చేయడమే లక్ష్యంగా ప్రభుత్వం అవసరమైన నిధులు మంజూరు చేస్తూ అభివృద్ధికి కృషి చేస్తుందన్నారు. రైతులు సహకార సంఘం సేవలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.ఈ సమావేశంలో సొసైటీ సీఈవో వందనపు వెంకటేశ్వర్లు, వైస్ చైర్మన్ మోడెం శ్రీలత, డైరెక్టర్లు కేతిరెడ్డి రవీందర్ రెడ్డి, ఎలగందుల రామచంద్రు, భిక్షం రెడ్డి, మజీద్, పులుగుజ్జ యాకయ్య, ఈదప్ప, ఎడ్ల మల్లయ్య, రామనర్సమ్మ, పూలమ్మ, సిబ్బంది యాదగిరి, ఉమేష్, మహేష్, రైతులు పాల్గొన్నారు.

# ఆరుట్ల స్మారక క్రీడోత్సవాల్లో పాల్గొన్న బీర్ల

క్రీడాకారులకు బహుమతులు అందజేస్తున్న బీర్ల ఐలయ్య

క్రీడాకారులు బహుమతులు అందజేస్తున్న బీర్ల

ఆలేరు జనవరి 08(ప్రజా జ్యోతి):
ఆలేరు మండల కేంద్రంలోనీ ప్రభుత్వ బాలుర ఉన్నత పాఠశాల మైదానంలో ఆరుట్ల ఫౌండేషన్ ఆధ్వర్యంలో ఆరుట్ల కమలాదేవి



రామచంద్రారెడ్డి స్మారక క్రీడోత్సవాలు జనవరి 6 వ తేదీన ప్రారంభమై నేటితో ముగిస్తున్న సందర్భంగా ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య , మాజీ మంత్రి మోత్కుపల్లి నరసింహులు, మాజీ ఎమ్మెల్యే గొంగిడి సునీత మహేందర్ రెడ్డి, సిపిఐ రాష్ట్ర నాయకులు పల్ల వెంకటరెడ్డి లు విచ్చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆరుట్ల కమలాదేవి రామచంద్రారెడ్డి సాయుధ పోరాటములో చేసిన కృషి మరువలేనిదనీ, వారు వారసులు ఆరుట్ల ఫౌండేషన్ ద్వారా ప్రజలకు అనేక సేవలు చేస్తూ,విద్యార్థులను క్రీడల ద్వారా ప్రోత్సహిస్తున్న ఫౌండేషన్ నీ అభినందించారు.ప్రభుత్వం క్రీడలకు పెద్దపీట వేస్తుందని, ప్రతి ఏటా ఆరుట్ల ఫౌండేషన్ ద్వారా ప్రజలకు చేస్తున్న సేవలు చేయడం గొప్ప విషయం అని అన్నారు.ఈ కార్యక్రమంలో టీపిసిసి రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మదర్ డైరీ చైర్మన్ మధుసూదన్ పాల్గొని వివిధ ఆటలలో గెలుపొందిన విద్యార్థిని విద్యార్థులకు బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ చైర్మన్ వస్పరి శంకరయ్య, జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలు నీలం పద్మ, డీఈవో సత్యనారాయణ , ఎంఈఓ లక్ష్మి, మున్సిపల్ కమిషనర్ కే. లక్ష్మి, హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు



దాసరి మంజుల, ఆరుట్ల ఫౌండేషన్ చైర్మన్ సుశీల దేవి ,ఆర్గనైజ్ కన్వీనర్ పూల నాగయ్య, కో కన్వీనర్ గడసంతల మధుసూదన్, పోరెడ్డి రంగయ్య ,ఎన్సిసి అధికారి దూడల వెంకటేష్, ఆరుట్ల శ్రీకాంత్, మమత, బిఆర్ఎస్ పార్టీ పట్టణ అధ్యక్షులు పుట్ట మల్లేష్ గౌడ్, కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఎంఏ ఎజాజ్, సిపిఐ జిల్లా కార్యవర్గ సభ్యులు చెక్క వెంకటేష్, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# రైతు శ్రేయసే ప్రభుత్వ ధ్యేయం

ఆలేరు మండలంలో పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన చేసిన ప్రభుత్వ విప్ ఎమ్మెల్యే బీర్ల ఐలయ్య

అభివృద్ధి పనులకు రిబ్బన్ కట్ చేస్తున్న బీర్ల అయిలయ్య

ఆలేరు, జనవరి08(ప్రజాజ్యోతి):
రైతు శ్రేయస్సు కోసమే ప్రభుత్వం కృషి చేస్తుందని ఆలేరు శాసనసభ్యులు ప్రభుత్వ విప్ బీర్ల ఐలయ్య అన్నారు. బుధవారం యాదాద్రి భువనగిరి





జిల్లా ఆలేరు మండలం కొలనుపాక గ్రామంలో వాగు లో చెక్ డ్యామ్ నిర్మాణం కోసం 3కోట్ల46 లక్షల 60వేల రూపాయల నిధులతో శంకుస్థాపన చేశారు అనంతరం మాట్లాడుతూ కొలనుపాక గ్రామంలో జాతీయ ఉపాధి హామీ పథకం కింద 15 లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు పనులకు శంకుస్థాపన చేశామన్నారు
ఆలేరు పట్టణంలో 50లక్షల రూపాయల నిధులతో మహిళా శక్తి భవనం,తో పాటు ఇందిరమ్మ డెమో ఇల్లు నిర్మాణం కోసం భూమి పూజ చేసి శంఖుస్థాపన చేశామన్నారు తర్వాత గుండ్ల గూడెం గ్రామంలో 5లక్షల రూపాయల నిధులతో సీసీ రోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారుఆలేరు మండలం శారజిపేట గ్రామంలో సిసిరోడ్డు నిర్మాణం కోసం శంకుస్థాపన చేసి 3కోట్ల46 లక్షల 60 వేల నిధులతో ఈ చెక్ డ్యామ్ నిర్మాణం చేయడం జరుగుతుందని,ఈ చెక్ డ్యామ్ వల్ల రైతులకు ఎంతో మేలు జరుగుతుందన్నారు.గంధమల్ల



నుండి మరోసారి రైతులకోసం నీటి ని విడుదల చేయనున్నట్లు తెలిపారు. సంక్రాంతి పండుగ నుంచి రైతులకు రైతు భరోసా ఇవ్వనున్నట్లు తెలిపారు. అవసరమయ్యే లబ్ధిదారులకు రేషన్ కార్డఅందజేయనున్నట్లు తెలిపారు. గ్రామాల్లో ఈ ప్రభుత్వం ఆరు గ్యారెంటీలతో పాటు గ్రామాభివృద్ధికి కృషి చేస్తుందని అన్నారు గ్రామాల్లో మిగిలిపోయిన రోడ్లను భవనాలను నిర్మాణం చేసుకొని గ్రామాన్ని అన్ని రకాలుగా అభివృద్ధి చేసుకుందామని అన్నారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ అయినాల చైతన్య మహేందర్ రెడ్డి, టీపీసీసీ రాష్ట్ర కార్యదర్శి జనగాం ఉపేందర్ రెడ్డి, మహిళా జిల్లా అధ్యక్షురాలు నీలం పద్మ, మాజీ ఎంపీపీ అశోక్, టౌన్ అధ్యక్షులు ఎజాస్,మండల పార్టీ అధ్యక్షులు వెంకటేశ్వరరాజు, మాజీ ఎంపిటిసి ఆరే ప్రశాంత్, మార్కెట్ కమిటీ డైరెక్టర్ లు మోతే మైసయ్య,చిలుకు కిష్టయ్య, గ్రామ శాఖ అధ్యక్షులు విజేందర్రెడ్డి, దూసరి అంజయ్య, మురళి, కంతి నాగరాజు, బంద్రు జాంగిర్, నాయకులు చాద రాజు, గాదె సోమిరెడ్డి,బుగ్గ నవీన్, సైదాపురం సురేష్, మామిడాల నరసింహులు, అశోక్, ముదిగొండ శ్రీకాంత్,ఆలేటి అనిల్, తుంగ కుమార్, అంగిడి ఆంజనేయులు, తదితరులు పాల్గొన్నారు

ప్రజాజ్యోతి
గురువారం, 09 జనవరి 2025

# భర్తను హతమార్చేందుకు భార్య పన్నాగం

**అక్రమ సంబంధానికి అడ్డుగా ఉన్నాడని**
**హత్యాయత్నానికి సుపారి 50 వేలు**
**కండువాని మెడక చుట్టి చంపేందుకు ప్రయత్నం**
**నలుగురు పై కేసు నమోదు**

కోదాడ టౌన్, జనవరి 8 (ప్రజా జ్యోతి):
అక్రమ సంబంధానికి భర్త అడ్డుగా ఉన్నాడని భార్య ప్రియుడితో కలిసి పన్నాగం పన్నీ 50వేల రూపాయలతో హతమార్చడానికి భార్య యత్నించిన సంఘటన నియోజకవర్గంలో మంగళవారం కలకలం సృష్టించింది. స్థానికులు తెలిపిన వివరాల ప్రకారం మండల పరిధిలోని తొగర్రాయి గ్రామానికి చెందిన బాలేబోయిన ముత్తయ్య (వెంకయ్య) భార్య ధనలక్ష్మి ఆటోలో గ్రామ గ్రామాన తిరుగుతూ పండ్లమ్ముకుని జీవనం సాగిస్తున్నారు. ముత్తయ్య కి ఆరోగ్యం బాగోలేకపోవడంతో గుడిబండ గ్రామానికి చెందిన కొండ గోపి అనే వ్యక్తి తో ధనలక్ష్మి పరిచయం పెంచుకొని ఆటో డ్రైవర్గా గోపితో పండ్లు అమ్మేవారు. వారిద్దరికీ అక్రమ సంబంధం ఉండడంతో గమనించిన భర్త ధనలక్ష్మిని మందలించడంతో అడ్డుగా ఉన్న భర్త ముత్తయ్యను హతమార్చాలని ధనలక్ష్మి గోపీలు పన్నాగం పన్ని తొగర్రాయి గ్రామానికి చెందిన వీరబాబు జగ్గయ్యపేటకు చెందిన నాగరాజు ఇద్దరు వ్యక్తుల కి 50వేల రూపాయలు సుపారి ఇచ్చి హతమార్చాలి అని చెప్పారు. దీంతో ఆ ఇద్దరు వ్యక్తులు మంగళవారం నాడు ఒంటరిగా ఉన్న ముత్తయ్య ఇంటికి వెళ్లి కండువాను మెడకు చుట్టి హత్య చేయాలని ప్రయత్నించగా ముత్తయ్య కేకలు వేయడంతో ఆర్తనాదాలు విన్న చుట్టుపక్కల గ్రామస్తులు రావడం తో ఆ ఇద్దరు వ్యక్తులు పరారయ్యారు. దీంతో ముత్తయ్య రూరల్ పోలీస్ స్టేషన్లో ఫిర్యాదు చేయగా అత్యాయత్నానికి ప్రయత్నించిన ఇద్దరినీ పన్నాగం పండిన ధనలక్ష్మి గోపిని నలుగురిని అరెస్టు చేసి వారిపై కేసు నమోదు చేసి రూరల్ పోలీస్ స్టేషన్కు తరలించారు. దీంతో పట్ట పగలే గ్రామంలో హత్యాయత్నానికి పాల్పడిన విషయం నియోజకవర్గ వ్యాప్తంగా సంచలనంగా మారింది.

# రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

**- సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు**

భూదాన్ పోచంపల్లి, జనవరి 08 (ప్రజాజ్యోతి):
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీని పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు అన్నారు. గురువారం రోజున గుర్రం బావి సిపిఎం శాఖ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలను ఇచ్చి సంవత్సరం గడుస్తున్న హామీలను పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. రైతాంగానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేసి రైతు భరోసాను రైతు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సామ జంగారెడ్డి శాఖ సభ్యులు దయాకర్ రెడ్డి మల్లారెడ్డి సత్తిరెడ్డి సుధాకర్ రెడ్డి పాండు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## రుణమాఫీ అమలు చేయడంలో ప్రభుత్వం విఫలం

– సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు

భూదాన్ పోచంపల్లి, జనవరి 08 (ప్రజాజ్యోతి)
తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు రుణమాఫీని పూర్తిగా అమలు చేయడంలో విఫలమైందని సిపిఎం మండల కార్యదర్శి వర్గ సభ్యులు మంచాల మధు అన్నారు. గురువారం రోజున గుర్రం బావి సిపిఎం శాఖ సమావేశానికి హాజరై ఆయన మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల ముందు ప్రజలకు అనేక వాగ్దానాలను ఇచ్చి సంవత్సరం గడుస్తున్న హామీలను పూర్తిగా అమలు చేయలేదని అన్నారు. రైతాంగానికి ఎన్నికల ముందు ఇచ్చిన హామీలలో రైతు రుణమాఫీని పూర్తిగా అమలు చేసి రైతు భరోసాను రైతు ఖాతాలో జమ చేయాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో మండల కమిటీ సభ్యులు సామ జంగారెడ్డి శాఖ సభ్యులు దయాకర్ రెడ్డి మల్లారెడ్డి సత్తిరెడ్డి సుధాకర్ రెడ్డి పాండు రంగారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# అభివృద్ధి అంటేనే కాంగ్రెస్

## నియోజకవర్గాన్ని అన్ని రంగాలలో అభివృద్ధి చేయడమే లక్ష్యం : ఎమ్మెల్యే మందుల సామేల్

**తిరుమలగిరి జనవరి 8 (ప్రజాజ్యోతి)**
తిరుమలగిరి మండల పరిధిలోని మామిడాల ,వెలిశాల గ్రామ పంచాయతీలలోఅంగన్వాడి,గ్రామపంచాయతీ బవన నిర్మాణ పనులకు



శంకుస్థాపన చేసిన తుంగతుర్తి శాసనసభ్యులు మందుల సామేల్ . ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వ హయాంలోనే మారుమూల గ్రామాలు గ్రామపంచాయతీలు ఎంతో అభివృద్ధి చెందాయని అన్నారు, గత బి ఆర్ ఎస్ పాలనలో గ్రామ గ్రామాలన్నీ నిరుపయోగంగా ఉండి ప్రజలకు కనీస సౌకర్యాలు కల్పించడంలో పూర్తిగా విఫలమయ్యారని అన్నారు కనీసం గ్రామాలకు ప్రజలు వెళ్లడానికి రోడ్డు లేని గ్రామాలు ఎన్నో ఉన్నాయని అన్నారు రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన అనతి తుంగతుర్తి నియోజకవర్గంలో సుమారు 200 కోట్లతో అన్ని గ్రామాలకు రోడ్లు సాగు తాగునీరు పాఠశాల భవనాలు మంచిని ట్యాంకులు నిర్మించామని అని చెప్పారు తిరుమలగిరి మండలంలో అన్ని గిరిజన తండాలకు బిటి రోడ్లను నిర్మించామని ఆయన చెప్పారు తొండ గ్రామంలో ఇంటిగ్రేటెడ్ పాఠశాల భవన నిర్మాణ పనులకు




శంకుస్థాపన చేశామని అని చెప్పారు అలాగే గ్రామాలలో ప్రజలకు కావాల్సిన మౌలిక వసతులను కల్పించడానికి కృషి చేస్తానని అని చెప్పారు
ఈ కార్యక్రమంలో మండల తహసిల్దార్ హరిప్రసాద్ ఎంపీడీవో లాజర్ డి ఈ బాబురావు అంగన్వాడి సూపర్వైజర్లు ఎండి కైరునిస కందుకూరి మంగమ్మ మండల పార్టీ అధ్యక్షులు ఎల్సోజు నరేష్ వర్కింగ్ ప్రెసిడెంట్ జుమిలాల్ నాయక్ జిల్లా నాయకులు సుంకరి జనార్ధన్ వీరేష్ గ్రామ పార్టీ అధ్యక్షులు గజ్జి లింగయ్య , ఖమ్మం సతీష్ వేణు రావు అంబేద్కర్ యాకయ్య భాస్కర్ తదితరులు పాల్గొన్నారు

# మంత్రి పిఏ నంటు హల్ చల్ చేసిన వ్యక్తి అరెస్ట్

కోదాడ టౌన్, జనవరి 8 ( ప్రజా జ్యోతి):
నీటిపారుదల పౌరసరఫరాల శాఖ మంత్రి ఉత్తంకుమార్ రెడ్డి పిఏ నంటు హల్చల్



చేసిన వ్యక్తిని కోదాడ పోలీసులు అరెస్టు చేశారు. డీఎస్పీ శ్రీధర్ రెడ్డి వెల్లడించిన వివరాల ప్రకారం.... మెదక్ జిల్లా తూప్రాన్ మండలం కోనాయిపల్లి గ్రామానికి చెందిన పంది యాదగిరి (24) హైదరాబాదు నుండి ప్రైవేట్ జాబ్ చేస్తున్నట్లుగా తెలిపారు.
సుమారు 6 నెలల క్రితం ఐసిడిఎస్ ప్రాజెక్టు సూపర్వైజర్ కు ఫోన్ నెంబర్స్ గూగుల్ సెర్చ్ నుండి తీసుకొని వారికి ఫోన్ చేసి సమస్యలు పరిష్కరిస్తానని మాయమాటలు చెప్పి వారి వద్ద డబ్బులు వసూలు చేస్తున్నాడు. డబ్బులు ఇవ్వని వాళ్ళని బూతులు తిట్టి సెక్స్వల్ గా వేధిస్తుండేవాడు కోదాడ ఐసిడిఎస్ సూపర్వైజర్ కోట సూర్య కళ సెల్ నెంబర్ను గూగుల్లో తీసుకొని ఫోన్ చేసి తాను మంత్రి ఉ



త్తంకుమార్ రెడ్డి పర్సనల్ అసిస్టెంట్ నరేష్ రెడ్డిని చెప్పి మీకు ఏమైనా సమస్యలు ఉన్నాయా అని అడిగి తదుపరి ఆమెను లైంగికంగా వేద పూలకు గురి చేశాడని అంతేకాకుండా హుజూర్నగర్ మేళ్లచెరువు నూతనకల్ నేరేడుచర్ల పరిగి పోలీస్స్టేషన్లో పరిధిలో పనిచేస్తున్న అంగనవాడి సూపర్వైజర్లు ఐసిడిఎస్ సూపర్వైజర్ ను కూడా వేధించేవాడు ఈ విషయమై పలు పోలీస్ స్టేషన్ నందు కేసులు నమోదు అయినట్లుగా తెలిపారు. బుధవారం ఉదయం సమయంలో నిందితుడు బస్సులో విజయవాడ వెళుతున్నట్లు సమాచారం మేరకు కోదాడ టౌన్ సిఐ రాము ఆధ్వర్యంలో కోదాడ టౌన్ ఎస్ఐ రంజిత్ రెడ్డి తన సిబ్బందితో వెళ్లి పంది యాదిగిరిని అదుపులో తీసుకొని విచారణ చేసినట్లుగా తెలిపారు విచారణలో నిందితుడు తన నేరాలను అంగీకరించాడు . నిందితుడు వద్ద ఒక మొబైల్ ఫోన్స్ స్వాధీనం చేసుకొని ఏడు క్రిమినల్ కేసు నమోదు చేసినట్లుగా జడిశెలకు రిమాండ్కు తరలించినట్లు డిఎస్పి తెలిపారు ఈ మీడియా సమావేశంలో టౌన్ సిఐ రాము, ఎస్సై రంజిత్ రెడ్డి, ఐడి పార్టీ బాల్తు శ్రీనివాస్, రామారావు, సతీష్ నాయుడు, ఎల్లారెడ్డి పాల్గొన్నారు.

# నిధులు మంజూరు పట్ల హర్షం

చిట్యాల జనవరి 8 ప్రజా జ్యోతి
చిట్యాల మండలం ఏలికట్టె గ్రామం నుంచి ఉరుమడ్ల వరకు రోడ్డు నిర్మాణానికి నిధులు మంజూరు చేయించిన నాయకులకు మండల



కాంగ్రెస్ అధ్యక్షుడు లక్ష్మీనరసింహ ధన్యవాదాలు తెలిపారు. శాసన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డి, %మీూా% వేముల వీరేశం చిత్ర పటాలకు



పాలాభిషేకం చేశారు. గ్రామశాఖ అధ్యక్షుడు నాగార్జున, యాదగిరి, గుత్తా యాదగిరి రెడ్డి, కొండ కింది వెంకట్ రెడ్డి తదితరులు ఉన్నారు. ఉరుమడ్ల గ్రామంలో చిట్యాల మండలం ఉరుమడ్ల గ్రామానికి రూ. 6.5 కోట్ల నిధులు మంజూరు చేయించడం పట్ల రైతులు హర్షం వ్యక్తం చేస్తూ.. బుధవారం నేతల చిత్రపటాలకు పాలాభిషేకం చేశారు. ఉరుమడ్ల ఊర చెరువు, పటేల్ కుంట మరమత్తుల నిమిత్తం, ఉరుమడ్ల నుంచి చిన్న కాపర్తి రోడ్డు, ఉరుమడ్ల నుంచి ఎలికట్టె రోడ్డు అభివృద్ధికి నిధులు మంజూరు చేయించిన మండలి ఛైర్మన్ గుత్తా సుఖేందర్ రెడ్డికి ఉరుమడ్ల గ్రామాల రైతులు కృతజ్ఞతలు తెలిపారు.

# క్రీడా పోటీలు ఆరోగ్యకరం

**చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి**
**సంస్థాన్ నారాయణపురంలో క్రికెట్ పోటీలను ప్రారంభించిన ఏసిపి**

సంస్థాన్ నారాయణపురం, జనవరి 08, (ప్రజాజ్యోతి) : క్రీడా పోటీలు ఎంతో ఆరోగ్యకరమని చౌటుప్పల్ ఏసిపి మధుసూదన్ రెడ్డి అన్నారు. సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో మండల స్థాయి ఎస్ ఎన్





పి ఎల్ సీజన్ 4 క్రికెట్ పోటీలను బుధవారం ఏసిపి మధుసూదన్ రెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నేటి ఉరుకుల పరువుల జీవితంలో మానసిక ఉల్లాసం శారీరక శ్రమ





ఆటల ద్వారా లభిస్తుందన్నారు. ఆటలలో పోటీతత్వం, నాయకత్వం లక్షణాలు మెరుగుపడతాయన్నారు. క్రికెట్ పోటీలను నిర్వహిస్తున్న స్పాన్సర్లు కాంగ్రెస్ నాయకులు ముద్దంగుల నరసింహ, ఉప్పల లింగస్వామి, ఎస్ ఎన్ పి ఎల్ అధ్యక్షుడు ఉప్పల నాగరాజు లను అభినందించారు. అనంతరం స్వయంగా బ్యాటింగ్, బౌలింగ్ చేసి నిర్వాహకులను ఉత్సాహపరిచారు. కార్యక్రమంలో చౌటుప్పల్ సిఐ రాములు, ఎస్సై జగన్, మాజీ ఎంపీపీలు గుత్తా ఉమా ప్రేమ్చందర్ రెడ్డి, వాంకుడోత్ బుజ్జి నాను నాయక్, మాజీ జెడ్పిటిసి వీరమల్ల భానుమతి వెంకటేశం గౌడ్, రాష్ట్ర నాయకుడు మన్నే నర్సిరెడ్డి, జిల్లా కాంగ్రెస్ ఉపాధ్యక్షుడు మందుగుల బాలకృష్ణ, కార్యదర్శి ఏపూరి సతీష్, కరెంటోత్ బిక్షపతి నాయక్, నోముల మాధవరెడ్డి, దోనూరు జయపాల్ రెడ్డి, మునగాల రమణారెడ్డి, కొండ్రెడ్డి నరసింహ, రాచకొండ రమేష్ బాబు, బానోత్ కిషన్, జక్కడి చంద్రారెడ్డి, షబ్బీర్ అలీ, వెనుముల శంకర్ రెడ్డి, గుత్తా శేఖర్ రెడ్డి, ఉప్పల కృష్ణ, పానుగోతు బాలు నాయక్, కరెంటు రమేష్ నాయక్, ఆర్గనైజర్లు కొండ శ్రీకాంత్ గౌడ్, విడమ్ సాయికుమార్, మిర్యాల శ్రీహరి, పల్లె ఆనంద్, పెద్ద గోని రాజు, కొండా నవీన్ రాసమల్ల సంపత్, సికిల మెట్ల శివ, కొప్పు రామకృష్ణ, ఈసం బన్నీ తదితరులు పాల్గొన్నారు.

# గోవింద నామ స్మరణతో సాగిన శోభాయాత్ర

మొదటిపేజీ తరువాయి..

శోభాయాత్ర ఘనంగా జరిగింది. వందల సంవత్సరాల నుండి దేవాలయంలో ఉన్న తొమ్మిది (9) రకాల ఇత్తడి వాహనాలపై దేవతామూర్తులను,



అమ్మవార్లను అందంగా అలంకరించి పురవీధులలో విద్యుత్ కాంతుల మధ్య 108 కాగడాలతో ఊరేగించారు. గత 24 రోజుల నుండి గోదాదేవి చేసిన ధనుర్మాస వ్రతానికి పులకించిన స్వామి తన పరివారంతో శోభాయాత్రగా విచ్చేసిన అద్భుత దృశ్యం నేడు ఆవిష్కృతమైంది. శోభాయాత్ర వాహన శ్రేణికి ముందుగా విశ్వక్సేనుడు పల్లకిలో బయలుదేరాడు. తదుపరి చిన్న పెద్ద గరుడ వాహనాలపై సీతారామచంద్రస్వామి, వేణుగోపాలస్వామి, కల్పవృక్ష వాహనంపై గోదాదేవి, హనుమ వాహనంపై శిఖర పెరుమాళ్ళు, అశ్వ వాహనపై నమాల్వార్లు, చిలుక వాహనంపై పెరియాల్వార్ల దేవతా మూర్తులను పట్టు వస్త్రాలు, పూలమాలల తో అలంకరించి ఊరేగించారు. చివరగా రోమ రోమ న రామ నామాన్ని నిలుపుకున్న హనుమంతుడు గజ వాహనంపై శోభాయాత్రకు బయలుదేరాడు. శోభాయాత్ర సందర్భంగా దేవాలయాన్ని రంగురంగుల విద్యుత్ దీపాలతో,పూల, మామిడి తోరణాలతో అందంగా అలంకరించారు. ధనుర్మాసంలో నిర్వహించే ఇట్టి శోభాయాత్ర ప్రతి సంవత్సరం ఒక పండుగలా సాగుతోంది. వేలాదిగా భక్తులు, మహిళలు తెల్లవారుజాముననే దేవాలయానికి మంగళ హారతులతో పాల్గొనడం విశేషం. స్వామివారి పెద్ద గరుడు వాహనాన్ని మోసేందుకు భక్తులు పోటీపడ్డారు. గత రాత్రి నుండి పురవీధులను మున్సిపల్ సిబ్బంది నీళ్లతో శుభ్రపరిచారు. మహిళలు పురవీధులన్నీ వివిధ రకాల రంగులతో రంగవల్లులతో స్వామివారికి స్వాగతం పలికారు. మహిళా భక్తుల కోలాటాలతో, గోవింద నామ స్మరణతో వీధులన్నీ మార్మోగాయి. పాత బస్టాండ్ వద్ద ఎదురుకోల్లు మహోత్సవం కన్నుల పండుగలా అర్చక స్వాములు వేద పారాయణ%శీ%తో



నిర్వహించారు. భక్తులు దేవతా మూర్తులను కీర్తిస్తూ అంగరంగ వైభవంగా శోభాయాత్ర జరిగింది.
ఇట్టి సందర్భంగా వేద పండితుల వేద పఠనం రమణీయంగా సాగింది. తిరు- పావై, హారతి పాటలు ఎంతో వైభవంగా సాగాయి. పకీర నాదస్వర బృందం ఆలపించిన కీర్తనలు భక్తులను పారవశ్యంగా సాగాయి. అన్నమయ్య భజన మండలి పాటలు భక్తులను ఉర్రూతలూగించాయి. పట్టణ భక్తులు,పుర ప్రము- ఖులు బోయులుగా స్వామివారి వాహనాలను తమ భుజాలపై మోసి ఊరేగించడం విశేషం.ఈ కార్యక్రమంలో దేవాలయ ఈ.ఓ గుజ్జుల కొండారెడ్డి, దేవస్థానం అభివృద్ధి మండలి సభ్యులు గుండా రమేష్, నందయ్య, కోట సూర్యప్రకాష్ రావు, మహిళలు వంకాయల పద్మ, భారతమ్మ, పిచ్చమ్మ, వెన్న పద్మ అర్చకులు స్థానాచార్యులు, పట్టణ ప్రముఖులు,విశేషంగా మహిళలు పాల్గొన్నారు....

# వడివడిగా అడుగులు



మొదటిపేజీ తరువాయి..

కోడూరు సంగేమ్ బ్రిడ్జి కి సంబంధించి ప్రతిపాదనలు పంపించగా రూ.12 కోట్లు మంజూరు చేయించారు. వెంటనే పనులు సైతం ప్రారంభించారు.అప్పటి వరకు తాత్కాలికంగా బ్రిడ్జి పక్క నుంచి ప్రయాణికులు రాకపోకలు సాగించేందుకు మట్టిరోడ్డు ను ఏర్పాటు చేశారు. ప్రస్తుతం బీటీ రోడ్డు పనులతో పాటు బ్రిడ్జి నిర్మాణ పనులు చురుగ్గా సాగుతున్నాయి. ఈ బ్రిడ్జి నిర్మాణం పూర్తయితే ఈ గ్రామాల ప్రజలకు, ప్రయాణ కష్టాలు తీరనున్నాయి.ఈ ప్రాంత ప్రజల ఎన్నో ఏళ్ల కల ఎమ్మెల్యే కృషితో సాకారమైంది. బ్రిడ్జి నిర్మాణం పనులు చురుగ్గా సాగడంతో ఈ ప్రాంత ప్రజలు హర్షం వ్యక్తం చేస్తూ ఎమ్మెల్యే మందులకు కృతజ్ఞతలు తెలుపుతున్నారు.ఇటీవలే ఎమ్మెల్యే మందుల సామెల్ బ్రిడ్జి నిర్మాణం పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి సంతృప్తిని వ్యక్తం చేశారు. పనుల్లో నాణ్యత లోపించకుండా చూడాలని కాంట్రాక్టర్‌ను ఆదేశించారు.

**తుంగతుర్తి అభివృద్ధి ఎమ్మెల్యే తోనే సాధ్యం**
**కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను**



దశాబ్దాలుగా ఈ ప్రాంతాన్ని ఏలిన నాయకులు ఏ ఒక్కరు కూడా చేయని పనిని స్వతహాగ ఉద్యమ నాయకుడైన ఎమ్మెల్యే ఈ ప్రాంత ప్రజల కష్టాలు తెలుసు కాబట్టి ఎమ్మెల్యేగా ఎన్నికైన వెంటనే కంకణ బద్దులై ఈ ప్రాంతాన్ని అభివృద్ధి చేస్తున్నారని, ఈ ప్రాంత అభివృద్ధి ఎమ్మెల్యే మందుల సామెల్ తోనే సాధ్యమని కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు దాసరి శ్రీను అన్నారు. వానకాలం వచ్చిందంటే ఈ గ్రామాల మధ్య రాకపోకలు నిలిచిపోయేవని, ఈ వంతెన నిర్మాణం అయితే ఈ ప్రాంత ప్రజలతోపాటు ఇటుగా వెళ్లే ప్రయాణికులకు సౌకర్యవంతంగా ఉంటుందని అన్నారు. మా చిరకాల స్వప్నం నెరవేరడానికి కృషిచేసిన సీఎం రేవంత్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు,ఎమ్మెల్యే మందుల సామెల్ కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

# విద్యుత్ షాక్ తో రైతు మృతి

మఠంపల్లి జనవరి 8 ప్రజా జ్యోతి

మఠంపల్లి మండలం కొత్త తండా గ్రామానికి చెందిన బానోతు తావు తండ్రి పెద్ద బిక్షం వయసు 43 సంవత్సరాలు తన యొక్క వ్యవసాయ భూమి వద్ద ట్రాన్స్ఫార్మర్ ను ఆఫ్ చేస్తుండగా ప్రమాదవశాత్తు కరెంటు షాక్ తగిలి చనిపోయినాడు.మృతుని భార్య అయిన పార్వతి ఫిర్యాదు మేరకు ఎస్సై పి.బాబు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు అన్నారు.మృతునికి ఇద్దరు కొడుకులు ఒక కూతురు ఉన్నారు.



ప్రజాజ్యోతి

గురువారం, 09 జనవరి 2025

# ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం

తుర్కపల్లి మండలం ,డిసెంబర్ 8 (ప్రజా జ్యోతి )
భారతీయ జనతా పార్టీ తుర్కపల్లి మండల శాఖ ఆధ్వర్యంలో ప్రభుత్వ దిష్టిబొమ్మ దగ్ధం కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా మండల పార్టీ అధ్యక్షుడు శత్రు నాయక్ మాట్లాడుతూ రాష్ట్ర భారతీయ పార్టీ నాంపల్లి కార్యాలయం పై కాంగ్రెస్ గుండాల దాడికి నిరసనగా దిష్టిబొమ్మ



కార్యక్రమాన్ని నిర్వహించినట్లు తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వము పాలనలో ఆరు గ్యారెంటీల అమలులో పూర్తిగా విఫలమై ప్రజల దృష్టిని పక్కదారి పట్టిస్తున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మేకల శ్రీనివాస్, సీనియర్ నాయకులు ఆకుల రమేష్, ఆకుల సైదులు, డొంకెన రాజు గౌడ్, చిన్న చలమయ్య ,మండల ప్రధాన కార్యదర్శి ఏడుమూల ఆంజనేయులు, జక్కుల వెంకటేష్, బీజేవైఎం జిల్లా కార్యదర్శి మేకల పాండు, బానోతు శంకర్ నాయక్, భీమారం కనకయ్య, రాము నాయక్, ఆకుల శీను, గొర్ల రామచంద్రం, ఆకుల భాస్కర్ , గోనె విజయ్, కందుకూరి వేణు ,ప్రభాకర్, శ్రీకాంత్ నాయక్, మైసయ్య, బచ్చల గోపి, పెండెం నరసింహులు, మల్లయ్య, భాస్కర్, పాముల రవి, కానమైన నరేష్ ,పాముల రామచంద్రం, భాస్కర్ పాల్గొన్నారు

## విద్యార్థులు మంచి ఫలితాలు సాధించాలి

**ప్రతీక్ ఫౌండేషన్ సీఈవో ఎం.వి గోనారెడ్డి**


**చిన్న మాదారం పాఠశాలలో విద్యార్థులకు టై, బెల్టులు పంపిణీ**

కనగల్ జనవరి 8 (ప్రజా జ్యోతి)
విద్యార్థులు కష్టపడి చదివి జీవితంలో ఉన్నత స్థాయికి ఎదగాలని ప్రతిక్



ఫౌండేషన్ సీఈఓ, ప్రముఖ విద్యావేత్త ఎం.వి గోనా రెడ్డి అన్నారు. బుధవారం కనగల్ మండలంలోని చిన్న మాదారం ఉన్నత పాఠశాలలో ప్రతీక్ రెడ్డి ఫౌండేషన్ రెడ్డి ఆధ్వర్యంలో విద్యార్థులకు టై ,బెల్టులు అందజేశారు. ఈ సందర్భంగా జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ..పేద విద్యార్థులకు ప్రతీక్ ఫౌండేషన్ ఎల్లవేళలా అండగా ఉంటుందని అన్నారు.పదవ తరగతి ఫలితాలలో 10 జీపీఏ పాయింట్లు సాధించిన విద్యార్థులకు ప్రతిక్ ఫౌండేషన్ నుండి ఆర్థిక సహాయం అందిస్తామని అన్నారు.పాఠశాల గ్రంథాలయానికి పుస్తకాలు అందజేసినట్టు తెలిపారు. పాఠశాల గెజిటెడ్ ప్రధానోపాధ్యాయురాలు వి.పద్మ అధ్యక్షతన జరిగిన కార్యక్రమంలో పల్ రెడ్డి ఫౌండేషన్ చైర్మన్ పల్ రెడ్డి రాంరెడ్డి, మాజీ సర్పంచ్ దేప నరేందర్ రెడ్డి,హుస్సేన్, రమేష్ రెడ్డి, రచయిత కోమటిరెడ్డి బుచ్చిరెడ్డి, మధుసూదన్ శశిరేఖ, ఉమా,వాసు రాజు మరియు విద్యార్థులు పాల్గొన్నారు.

### అంబేద్కర్ విగ్రహానికి రక్షణ కల్పించాలి : జింకల భాస్కర్



నేరేడుచర్ల జనవరి 8 (ప్రజా జ్యోతి): నేరేడుచర్ల ప్రధాన కూడలి వద్ద ఉన్నటువంటి రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహం రోడ్డు వెడల్పులో భాగంగా తీసి పక్కన పెట్టడం జరిగింది. కానీ నెలలు గడుస్తున్నా ఆ రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని మాత్రం పక్కన పడవేసి ఉంచడం ఆయనను అని విధాలా అవమానించినట్లే...... రోడ్డు పక్కనే కంటిచూపు మేరలో ఉన్నా కనీసం పట్టించుకోకపోవడం చాలా దుర్మార్గమని మాతరం యూత్ అధ్యక్షుడు జింకల భాస్కర్ అన్నారు ఈ సందర్భంగా మాట్లాడుతూ సంబంధిత అధికారులు వెంటనే అంబేద్కర్ విగ్రహానికి తగిన ఏర్పాట్లు చేసి పునః ప్రతిష్టించవలసిందిగా విజ్ఞప్తి చేశారు.

# మా భూమి ఆక్రమించి... మాపైనే దౌర్జన్యానికి పాల్పడుతున్నారు

## ఓ వితంతు మహిళ కుటుంబం ఆవేదన

మిర్యాలగూడ, జనవరి 08,( ప్రజాజ్యోతి ):
తన భర్త చనిపోయిన తర్వాత... మగదిక్కు లేని తమ అసహాయతను




ఆసరాగా చేసుకుని తన భర్త పేరిట ఉన్న భూమిని పక్క పొలానికి చెందిన సమీప బంధువులు ఆక్రమించడమే కాకుండా.. తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్నారని మిర్యాలగూడ పట్టణంలోని రామచంద్ర గూడెం కాలనీకి చెందిన దాసరాజు పద్మ, కుటుంబ సభ్యులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.
రాజీవ్ నగర్ కాలనీలోని వ్యవసాయ భూమి వద్ద విలేకరులతో మాట్లాడుతూ తన భర్త దాసరాజు నాగరాజు పేరిట సర్వే నెంబర్ 909 లో ఎకరం 10గుంటల భూమి ఉందన్నారు. నాగరాజు చనిపోయిన తర్వాత ఆయన పేరిట ఉన్న భూమిలోకి వ్యవసాయ పనులు చేసేందుకు వెళ్లిన మా కుటుంబ సభ్యులపై సమీప పొలానికి చెందిన వారు తమ భూమిని కబ్జా చేయడమే కాక దౌర్జన్యానికి పాల్పడుతున్నారని ఆరోపణలు వ్యక్తం చేస్తున్నారు.ఈ విషయంపై తాము కోర్టుకు వెళ్లగా తమకు అనుకూలంగా కోర్టు ఉత్తర్వులు ఇవ్వడంతో పాటు పోలీస్ రక్షణ కల్పించాలంటూ 2017 లోనే ఆదేశించినప్పటికీ పోలీసులు తమకు సహకరించట్లేదని అనేక ప్రశ్నలు వేసి కాలయాపన చేస్తున్నారన్నారు. పైగా కబ్జా చేసిన వారికి



అనుకూలంగా వ్యవహరిస్తున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే అదునుగా తమ భూమిని కబ్జా చేసిన వారు రాత్రికి రాత్రే దున్ని నాట్లు వేసుకుంటున్నారని , తాను తమ పిల్లలు ఏమి చేయలేని నిస్సహాయ స్థితిలో ఉన్నామంటూ ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇప్పటికైనా ఉన్నతాధికారులు స్పందించి పూర్తిస్థాయి విచారణ జరిపి తమ భూమి తమకు అప్పగించేలా చర్యలు తీసుకోవాలని కోరారు.కబ్జా చేసి, తమపై దౌర్జన్యానికి పాల్పడుతున్న వారి నుండి తమకు రక్షణకల్పించాలన్నారు. ఇదే అంశంపై టూ టౌన్ సిఐ పి. నాగార్జునను వివరణ కోరగా దాశరాజు పద్మ కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు క్షేత్ర పరిశీలనకు వెళ్లామని, వారు భూమి హద్దులు సక్రమంగా చెప్పలేకపోతున్నారని తెలిపారు. భూమి హద్దుల గుర్తింపు రెవెన్యూ అధికారులు చేపట్టాల్సి ఉందని, రెవెన్యూ అధికారులకు ఫిర్యాదు చేసుకోమని ఫిర్యాదుదారులకు తెలిపినట్లు సీఐ నాగార్జున చెప్పారు.

# జిల్లాలో కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి

## జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు

తుంగతుర్తి,జనవరి 8,(ప్రజా జ్యోతి)
రానున్న సంస్థ గత ఎన్నికల్లో అత్యధిక స్థానాలు కాంగ్రెస్ పార్టీ గెలుపొందులకు కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి కృషి చేస్తానని జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా అధ్యక్షురాలు తిరుమల ప్రగడ అనురాధ కిషన్ రావు అన్నారు. రెండవసారి కాంగ్రెస్ పార్టీ జిల్లా మహిళా కమిటి అధ్యక్షురాలిగా ఎన్నికైన సందర్భంగా బుధవారం కొత్తగూడెం లో జిల్లా కాంగ్రెస్ మహిళా నాయకురాలు మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల ఆధ్వర్యంలో కేక్ కట్ చేసి ,శాలువాతో ఘనంగా సన్మానించారు.
ఈ సందర్భంగా అనురాధ మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ బలోపేతానికి నేను చేపించిన అత్యధిక మహిళ సభ్యత్వ నమోదు ను గుర్తించిన ఏఐసీసీ నాయకులు రెండవసారి జిల్లా కాంగ్రెస్ మహిళా అధ్యక్షురాలిగా నియమించడం చాలా సంతోషంగా ఉందన్నారు. తన ఎన్నికకు సహకరించిన రాష్ట్ర, జిల్లా, మండల కాంగ్రెస్ పార్టీ నాయకులకు కృతజ్ఞతలు తెలిపారు. జిల్లా మహిళా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలుగా ఎంపిక కావడం పట్ల ప్రత్యేకంగా జిల్లా తుంగతుర్తి నియోజకవర్గ మహిళా కాంగ్రెస్ పార్టీ నాయకులు కార్యకర్తలు హర్షం వ్యక్తం చేశారు.ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షుడు దొంగరి గోవర్ధన్,హుజూర్నగర్ నియోజకవర్గ మహిళా అధ్యక్షురాలు



దేవారం అనిత ప్రభాకర్ రెడ్డి, కోదాడ మహిళా ప్రధాన కార్యదర్శి ఉదయశ్రీ, ప్రవీణ్ రెడ్డి, సోమయ్య వెంకన్న రాజు మహేష్ ప్రభాకర్ తదితరులు పాల్గొన్నారు.

# ధ్యానంతో విజ్ఞానం

కోదాడ టౌన్, జనవరి 8 (ప్రజా జ్యోతి):
కే.ఆర్.ఆర్. ప్రభుత్వ జూనియర్ కళాశాల కోదాడలో ఇంటర్మీడియట్ విద్యాశాఖ మరియు హార్ట్ ఫుల్ నెస్ సంస్థల సంయుక్త ఆధ్వర్యంలోవిద్యార్థులకు మూడో రోజు “హెల్ప్” కార్యక్రమం నిర్వహించడం జరిగింది.
కళాశాల ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి.లక్ష్మయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో ప్రధాన వక్తగా హార్ట్ ఫుల్ నెస్ సంస్థ సెంట్రల్ కో-ఆర్డినేటర్ కె .శివరామ ప్రసాద్ పాల్గొని “సరైన నిర్ణయాలతో సత్ఫలితాలు” అనే అంశంపై మాట్లాడారు. నిరంతరం సాధన తో ఫలితాలు సాధించవచ్చు అన్నారు. క్రమ పద్ధతిలో పఠనం చేయాలన్నారు. ఈర్ష, అసూయ, ద్వేషం,పగలను విడిచి పెట్టాలని, అందరూ స్నేహ భావంతో నడుచుకోవాలని అన్నారు.ధ్యానంతో విజ్ఞానం వస్తుందని అన్నారు. ఇన్చార్జి ప్రిన్సిపాల్ జి. లక్ష్మయ్య మాట్లాడుతూ... ఒక లక్ష్యంతో విద్యార్థులు సాగి ముందుకెళ్లాలని అన్నారు. ఒత్తిడిని అధిగమించినట్లయితే శాంతంగా ఉండవచ్చు అన్నారు. ఎకనామిక్స్ లెక్చరర్ ఆర్. పిచ్చిరెడ్డి మాట్లాడుతూ... ఎప్పటి పాఠాలు అప్పుడు చదివినట్లయితే విజయం మీదే అన్నారు. ధ్యానం చేయడం వలన ముఖాలలో తేజస్సు విస్తరిస్తుందని అన్నారు. హెల్ప్ సంస్థ వాలంటీర్ వెంకటరెడ్డి విద్యార్థులతో ధ్యానం చేయించడం జరిగింది.
ఈ కార్యక్రమంలో ఆర్.పిచ్చిరెడ్డి,వేముల వెంకటేశ్వర్లు, జి. యాదగిరి, వి.బల భీమారావు, జి.నాగరాజు, ఆర్ .రమేష్ శర్మ, పి. రాజేష్, బి. రమేష్ బాబు,జి.వెంకన్న, పి. తిరుమల, ఎస్. గోపికృష్ణ, ఎం.చంద్రశేఖర్,



సైదులు,ఎస్. కే. ముస్తఫా, ఎన్ .రాంబాబు, కె.శాంతయ్య, ఆర్. చంద్రశేఖర్, జ్యోతి, మమత, విద్యార్థులు పాల్గొన్నారు.



## కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మ దహనం చేసిన బిజెపి

**బిజెపి కార్యాలయం పై కాంగ్రెస్ గూండాలు దాడి చేశారని విమర్శ**

సంస్థాన్ నారాయణపురం,
జనవరి 08, (ప్రజాజ్యోతి) : కాంగ్రెస్ పార్టీ గూండాలు బిజెపి రాష్ట్ర పార్టీ కార్యాలయం పై చేసిన దాడికి నిరసనగా సంస్థాన్ నారాయణపురం మండల కేంద్రంలో బుధవారం బిజెపి ఆధ్వర్యంలో కాంగ్రెస్ పార్టీ దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా బిజెపి నేతలు మాట్లాడుతూ దాడులు దౌర్జన్యాలు చేసే



సంస్కృతి కాంగ్రెస్ పార్టీకే ఉందని బిజెపి నేతలు విమర్శించారు. ప్రతి రాజకీయ పార్టీకి నిరసన తెలిపే హక్కు ఉంటుందన్నారు. అలా నిరసన తెలిపితే దాడులు చేయడం ఏమిటని ప్రశ్నించారు. దాడులు చేసిన కాంగ్రెస్ గుండాలను తక్షణమే అరెస్టు చేసి కఠినంగా శిక్షించాలనీ డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కిసాన్ మోర్చా ఉపాధ్యక్షుడు భాస్కర నరసింహ గౌడ్, జిల్లా కార్యవర్గ సభ్యులు దాసోజు వెంకటాచారి, వంగరి రఘు, నందగిరి జగత్ కుమార్, నాయకులు ఆత్కూరి రాములు, కొర్ర నరేందర్, గడ్డం స్వామి, జక్కర్తి బిక్షపతి, పుష్కాగుల గిరిబాబు, సంగిశెట్టి లక్ష్మీనారాయణ , ఎలిజాల శ్రీను, భూసా శ్రీను, కట్కూరి వెంకటేష్, బద్దం యాదయ్య , గూండా మల్లేష్, నవీన్ చారి, శ్రీకాంత్, సురేందర్, మంజునాథ్, శ్రవణ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

## గ్రామీణ నిరుద్యోగులకు ఉచిత శిక్షణకై దరఖాస్తులు

భూదాన్ పోచంపల్లి, జనవరి 08 (ప్రజాజ్యోతి)
మండలంలోని జలాల్ పూర్ స్వామి రామానందతీర్థ గ్రామీణ సంస్థలో రాష్ట్రంలోని గ్రామీణ నిరుద్యోగ యువతీయువకులకు హాస్టల్, భోజనంతో కూడిన ఉచిత శిక్షణ.. అనంతరం ఉద్యోగ, ఉపాధి అవకాశాల కల్పన దిశగా గ్రామీణ సంస్థ చర్యలు చేపడుతోంది. పంచాయతీరాజ్, గ్రామీణాభివృద్ధి శాఖ పరిధిలోని ఈ సంస్థ ద్వారా ఉపాధి ఆధారిత సాంకేతిక శిక్షణా కార్యక్రమాలకు అర్హత, ఆసక్తిగల అభ్యర్థుల నుంచి



దరఖాస్తులను ఆహ్వానిస్తున్నారు. ఇంటర్మీడియట్ పాసైన వారికి మూడున్నర నెలల బేసిక్ కంప్యూటర్ డేటా ఎంట్రీ ఆపెరటర్, బికామ్ పాసైన వారికి మూడున్నర నెలల అకౌంట్స్ అసిస్టెంట్ (ట్యాలీ), ఇంటర్ పాసైన వారికి మూడున్నర నెలలపాటు కంప్యూటర్ హార్డ్వేర్ అసిస్టెంట్, పదో తరగతి పాసైన వారికి మూడున్నర నెలల ఆటోమొబైల్– టూవీలర్ సర్వీసింగ్, నాలుగు నెలల సెల్ఫోన్, ఎలక్ట్రానిక్ వస్తువుల రిపేర్, పది పాసైన/ ఐటీఐ ఉత్తీర్ణులైనవారికి ప్రాధాన్యత కల్పిస్తూ ఐదునెలల ఎలక్ట్రిషియన్ (డొమెస్టిక్), నాలుగు నెలల సోలార్ సిస్టమ్ ఇన్స్టాలేషన్, సర్వీస్లలో శిక్షణను ఇవ్వనున్నారు. వీరిలో ఎస్సీ, ఎస్టీ, మైనారిటీ విద్యార్థిని, విద్యార్థులకు ప్రాధాన్యతనివ్వనున్నారు. గురువారం (జనవరి 16న) యాదాద్రి జిల్లా భూదాన్ పోచంపల్లి మండలంలోని జలాల్పూర్ లోని ఈ సంస్థలో... గ్రామీణ యువతీయువకులు (18–30 ఏళ్ల మధ్యలోని వారు), తమ అర్హతల ఒరిజినల్ సర్టిఫికెట్స్, జిరాక్స్ సెట్తో, పాస్పోర్ట్ సైజు ఫొటో, ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్ తో హాజరుకావాల్సి ఉంటుందని బుధవారం ఈ మేరకు ఈ సంస్థ డైరెక్టర్ పీఎస్ఎస్ఆర్ లక్ష్మి ఒక ప్రకటనలో 9133908000, 9133908111, 9133908222, 9948466111 నంబర్ల ద్వారా తెలుసుకోవచ్చునని సూచించారు.

# ఫీజుల పేరుతో విద్యార్థులను వేధిస్తున్న ప్రైవేట్ స్కూళ్లపై చర్యలు తీసుకోవాలి

నార్కట్ పల్లి జనవరి 8 ( ప్రజా జ్యోతి ) :
విద్యార్థుల సమస్యల పైన నార్కట్ పల్లి ఎంఈఓ నరసింహ కు వినతి పత్రం అందించారు బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పల్లగొర్ల మోదీరాందేవ్మాట్లాడుతూ ఇయర్ ఎండింగ్ పరీక్షల టైంలో విద్యార్థులను ఫీజుల పేరుతో ప్రవేట్ స్కూల్ యజమాన్యం రక్తం తాగుతున్నరు. టెన్త్ క్లాస్ ఎగ్జామ్ ఫీజు 125ఉంటే విద్యార్థుల వద్ద నుంచి 2500 వసూలుచేస్తున్నారు. నార్కట్పల్లి బీసీ హాస్టల్ దగ్గర ఉన్న ఒక స్కూల్ 2500 ఎందుకు ఇవ్వాలని ప్రశ్నిస్తే డిఇఓ కి 150 ఇవ్వాలి ఎంఈఓ కి 50 రూపాయలు ఇవ్వాలి. విద్యార్థి జిరాక్స్ ఫోటో ఇతర ఖర్చులు 700 అని 2500 ఫీజు వసూలు చేస్తున్నాం అని విద్యార్థులు రక్తం తాగుతున్నారు. ఫీజులు కట్టలేదని ఎండలో నిలబెడుతున్నారు. ప్రవేట్ స్కూల్ యజమాన్యం 30 మంది ఉండాల్సినటువంటి తరగతి గదిలో 70 – 80 మంది విద్యార్థులను ఉంచుతున్నారు.టాయిలెట్స్ లేవు శానిటైజర్ సర్టిఫికెట్ లేదు ఫైర్ సర్టిఫికెట్ లేదు ఆయన యదేచ్చగా స్కూల్ నడుపుతున్నారు. అధికారులను అడుగుతే అలాంటి వాటిని గుర్తిస్తామని తప్పుకుంటున్నారు. సుప్రీంకోర్టు గైడెన్స్ ప్రకారం విద్యను వ్యాపారం చేయొద్దన్న ప్రవేట్ విద్యాసంస్థలు ఆ ఉత్తర్వులను పెడచెవ్విన పెట్టి ట్యూషన్ ఫీజు, యూనిఫామ్ ఫీజు, డొనేషన్ ఫీజు, బుక్స్ ఫీజు, బస్సు ఫీజు, అని అధిక ఫీజులతో విద్యార్థులను వారి తల్లిదండ్రులను వేధిస్తున్నారు.టెట్టు క్వాలిఫై కానీ టీచర్లతో టీచింగ్ చెప్పిస్తున్నారు.వ్యాలిడిటీ అయిపోయినటువంటి స్కూల్ బస్సులు నడిపిస్తూ విద్యార్థుల ప్రాణాలతో చెలగాటలాడుతున్నారు. ప్రైవేట్ స్కూల్ యజమాన్యం , విద్యార్థుల తల్లిదండ్రులు అప్పులు సప్పులు తెచ్చే ఆత్మహత్యలు చేసుకుని ఫీజులు కడుతుంటే ప్రభుత్వ నాయకులు స్పందిస్తలేరు. 2005లో హైకోర్టు ఫీజు నియంత్రణ చట్టం తీసుకొస్తే జీవోను అమల్లోకి తెస్తలేరు ప్రభుత్వం వెంటనే ఫీజు నియంత్రణ చట్టం అమల్లోకి తేవాలి. ప్రవేట్ స్కూల్ లపై ఒక



కమిటీ వేసి అధిక ఫీజులు వసూలు చేస్తున్నటువంటి విద్యాసంస్థల గుర్తింపు రద్దు చేయాలి. అధిక ఫీజులపై ఒక ట్రోల్ ఫ్రీ నెంబర్ ఏర్పాటు చేసి విద్యార్థులకు అందుబాటులో ఉంచాలి విద్యార్థుల అన్ని సమస్యలు పరిష్కరించాలని కోరారు. దీనిపై అధికారులు స్పందిస్తూ వారం రోజుల్లో అలాంటి స్కూల్ లపై చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు.ఈ సమావేశంలో బీసీ యువజన సంఘం నల్గొండ జిల్లా కన్వీనర్ ఎడ్ల మహాలింగం, భాస్కర్, మల్లారెడ్డి, సుధీర్, రామన్న గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

# జిల్లాలో దొంగతనాల నివారణకు పటిష్ఠ నిఘా ప్రత్యేక బృందాలు ఏర్పాటు

### మీ కాలనీల్లో సీసీటీవీ కెమెరాల ఎంతో ముఖ్యం
### అనుమానిత వ్యక్తుల కదలికలపై అప్రమత్తంగా ఉండాలి
### వెంటనే సమాచారాన్ని సంబంధిత పోలీస్ స్టేషన్ కి అందించాలి
### జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవార్

నల్గొండ జనవరి 8 (ప్రజా జ్యోతి)
జిల్లా పోలీసు కార్యాలయంలో పోలీస్ అధికారులతో ఏర్పాటు చేసిన సమీక్ష సమావేశంలో జిల్లాలో దొంగతనాలు నివారణకు పగలు రాత్రి పటిష్ఠ గస్తీ నిర్వహించాలని, పాత నేరస్తుల కదలికలపైన ఎప్పటికప్పుడు నిఘా పెట్టాలని అధికారులకు సూచించారు. రాత్రి,పగలు అన్ని ప్రాంతాల్లో క్షుణ్ణంగా గస్తీ నిర్వహించాలని పెట్రోలింగ్ నిర్వహిస్తున్న సమయంలో అనుమానిత వ్యక్తుల కదలికల పైన నిఘా పెట్టాలని అన్నారు .ప్రతి కాలనిలలో ముఖ్యమైన కూడలిలో,రహదారుల వెంట సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునేలా చర్యలు తీసుకోవాలని అన్నారు. జిల్లా ప్రజలు కూడా ఈ విషయంలో పలు జాగ్రత్తలు ముందుగానే తెలియజేస్తే అక్కడ పోలీస్ వారు నిఘా ఏర్పాటు చేయవచ్చు.మీ ఇంటికి,షాపులు, కాలనీలు,పరిసరాలు,షాపింగ్ మాల్స్ హై క్యాలిటి కెమెరాలు మరియు రాత్రి వేళల్లో కనిపించే విధంగా (నైట్ విజన్) కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలిపనిచేయని సి.సి.టి.వి కెమెరాలను పునరుద్ధించుకోవాలి.వాటికి సుమారు ఒక నెల పాటు రికార్డ్ ఉండే అయ్యే విధంగా డివిఆర్ లు ఏర్పాటు చేసుకోవాలి.మీకు ఎవరిపైన అనుమానం ఉన్న,అపరిచిత వ్యక్తులు సమాచారం తెలిసిన సంబంధిత పోలీస్ వారికి వెంటనే తెలియచేయాలి.నేరస్థులు దొంగతనం చేయుటకు ఉపయోగించే వస్తువులు అనగా ఇనుప రాడ్లు,స్క్రూ డ్రైవర్ లాంటి ఇతర పరికరాలను






తీసుకోవాలని అన్నారు. జిల్లాలో దొంగతనాల నివారణకు జిల్లా పోలీస్ యంత్రాంగం పటిష్ఠ నిఘా ఏర్పటు చేసి అన్ని ప్రాంతాలలో నిఘా పెట్టి నియంత్రణ చర్యలు చేపట్టామని అన్నారు.మీ ఇంటి పరిసరాల్లో, కాలనీల్లో,షాపులలో సిసిటివి కెమెరాలు అమర్చుకోవడం చాలా ముఖ్యమని, ఏదైనా సంఘటన జరిగిన వెంటనే సంబంధిత వ్యక్తుల కదలిక పై తగు చర్యలు తీసుకునుటకు వీటి ప్రాముఖ్యత చాలా అవసరం ఉంటుందని అన్నారు.కాబట్టి ప్రతి ఒక్కరు తమ ఇంటి పరిసరాల్లో కాలనీల్లో,షాపులలో మరియు ముఖ్యమైన ప్రదేశాల్లో సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు. దొంగతనాల నియంత్రణ జిల్లా ప్రజలు ఈ దిగువ తెలియజేసిన నిబ%శీ%ధనలు పాటిస్తూ పోలీస్ వారికి సహకరించగలరు.మీ విలువైన వస్తువులు బంగారం మరియు నగదు బ్యాంక్ లాకర్ లో బద్రపరచండి. ఇంటి డోర్ కి సెంట్రల్ లాకింగ్ వాడండి సుదూర ప్రాంతాలకు వెళ్లే పట్టణ మరియు గ్రామంలోని ప్రజలు సంబంధిత పోలీస్ స్టేషన్ అధికారులకు దొంగలకు కనపడకుండా జాగ్రత్తలు తీసుకోవాలి.మీ యొక్క నివాస స్థలాలు కాలనీలకు దూరంగా ఉన్నట్లయితే తప్పని సరిగా సీసీటివి కెమెరాలు ఏర్పాటు చేసుకోవాలి మరియు పగలు వేళలో కొత్త వ్యక్తులు కనిపిస్తే పోలీస్ వారికి వెంటనే సమాచారం ఇవ్వాలి మీ ఇంటి నుండి ఎక్కువ రోజులు దూరంగా ఉండాల్సి వస్తే మి ఇంటి సమాచారాన్ని ఇరుగు పొరుగు వారి నుండి తెలుసుకోవాలి. అలాగేమీ ఇంటి వద్ద వృద్ధులు,మహిళలు,పిల్లల ఉన్న సమయంలో "అపరిచితులు" వచ్చి చెప్పే సమాచారం నమ్మకండి.
మీ కాలనీల వాసులు గస్తీ తిరగడానికి కనీసం 25–40 సంవత్సరాల లోపు తెలివైన, నమ్మకమైన వ్యక్తులను మాత్రమే సెక్యూరిటీ ఏర్పాటు చేసుకోవాలి.ఏప్పటికప్పుడు పోలీస్ వారికి అనుమానితుల మీద మరియు దొంగతనాలపై సమాచారం అందించి పోలీస్ వారికి సహకరించండి.సమీప పోలీస్ స్టేషన్ల యొక్క సేవలను మరియు డయల్ 100 ను సద్వినియోగం చేసుకొని దొంగతనాలు నివారణకు సహకరించగలరు.

## హెూరాహెూరీ గా కొనసాగుతున్న క్రికెట్ క్రీడోత్సవాలు

నాగారం జనవరి 8 ప్రజా జ్యోతి:
మండల కేంద్రంలోని క్రాంతి యువజన సంఘం ఆధ్వర్యంలో ఉమ్మడి నల్లగొండ జిల్లా స్థాయి క్రికెట్ క్రీడోత్సవాలు హెూరాహెూరుగా కొనసాగుతున్నాయి. బుధవారం జరిగిన మ్యాచ్ లో మాలిపురం జట్టుపై నాగారం ప్రెస్ క్లబ్ విజయం సాధించింది. ఈ కార్యక్రమంలో క్రాంతి యు–ువజన సంఘం సభ్యులు, క్రీడాకారులు, గ్రామ ప్రజలు, యువకులు, తదితరులు పాల్గొన్నారు



ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం

గురువారం, 09 జనవరి 2025

## మలిదశ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలి

జిల్లా మంత్రికి, ముఖ్యమంత్రికి జేఏసీ విజ్ఞప్తి

గరిడేపల్లి,జనవరి 08(ప్రజా జ్యోతి):
మలిదశ ఉద్యమకారులకు ఇచ్చిన హామీలను వెంటనే అమలు చేయాలని మలిదశ ఉద్యమకారుల సంఘం చైర్మన్ రాపోలు నవీన్ కుమార్ డిమాండ్ చేశారు.మంగళవా రం జేఏసీ ఆధ్వర్యంలో పాలకీడు మండలం జానపహాడ్ సైదన్న దర్గా నుంచి సూర్యాపేట జిల్లా కేంద్రా నికి చేపట్టిన పాదయాత్రలో భాగంగా బుధవారం



సూర్యాపేట జిల్లా గరిడేపల్లి మండలం మీదగా పొనుగోడు, గడ్డిపల్లి ప్రధాన కూడళ్లలో మాట్లాడుతూ గత శాసనసభ ఎన్నికల ప్రచారంలో నాటి పీసీసీ అధ్యక్షుడు,నేటి రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు మలిదశ ఉద్యమకారులకు 250 గజాల స్థలంతో ఇల్లు నెలకు 25 వేల రూపాయ పెన్షన్ అందిస్తామని ఇచ్చిన హామీ వెంటనే అమలు చేయాలని కోరారు. 2001 నుండి 2014 వరకు జీవితంలో అత్యంత విలువైన సమయాన్ని తెలంగాణ ఉద్యమంలో అంకుటిత దీక్షతో పనిచేశారని,అనేక నిర్బంధాలకు లోనై,కేసుల,జైళ్ల పాలై అసమాన త్యాగాలు చేస కుటుంబాలకు దూరమై 1400 మంది విద్యార్థుల ఆత్మ బలిదానం తో ఏర్పడ తెలంగాణ నాడు బీజం వేసిన మలిదశ ఉద్యమకారుల ఆక్షంక్షలు నెరవేర్చులసినా బాధ్యత పాలకులపై ఉందని అభిప్రాయపడ్డారు. ఈ కార్యక్రమంలో ధనుంజయ నాయడు,రాంసైదులు,ఇంజమూరి రాజేష్,దనయ్య గౌడ్,పోకల వెంకటేశ్వర్లు, పిడమర్తి అంజి,పోలిశెట్టి రామయ్య,మామిడి అంజయ్య,మచ్చ హుస్సేన్, పగిడి లింగస్వామి,హుస్సేన్, పెరుమాళ్ళ సతీష్,వల్లంకొండ హరి బాబు,నాగార్జున,చిలక బాబు,రణపంగ సైదులు,వనపట్ల శోభ, ఇంతియజ్,అమవరపు వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## బిజెపి నాయకుల ఆందోళన

చిట్యాల జనవరి 8 ప్రజా జ్యోతి
భారతీయ జనతా పార్టీ రాష్ట్ర కార్యాలయం పై నిన్న కాంగ్రెస్ నాయకులదాడికి నిరసనగా బుధవారం నల్గొండ బిజెపి అధ్యక్షుడు నాగం వర్షిత్ రెడ్డి ఆధ్వర్యంలో చిట్యాల మండల కేంద్రంలో రాస్తా



రోకో,నిరసన తెలిపారు , సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దగ్ధం చేసేందుకు ప్రయత్నించారు పోలీసులు వెంటనే అడ్డుకున్నారు ఈకార్యక్రమంలో బిజెపి రాష్ట్ర ఎస్సీ మోర్చా కార్యదర్శి మాస శ్రీనివాస్ , మండల అధ్యక్షులు పొట్లపెల్లి నరసింహ,పట్టణ అధ్యక్షులు కురెళ్ళ శ్రీను,,కిసాన్ మోర్చా జిల్లా కార్యదర్శి కన్నెబోయిన మహాలింగం. పట్టణ ప్రధాన కార్యదర్శి ఈర్డుల మల్లేష్ కుమార్,పాల రవి వర్మ, వెంకన్న,పిల్లి రవి,పాల శివ,రాహుల్, కోరబోయిన లింగస్వామి,ఉయ్యాల లింగస్వామి,కోయాడ సత్యం, సాగర్ల వెంకటేష్ యాదవ్ ,పున్న విష్ణు,గుంటోజు నాగచారి . భానుక ఉదయ్. చంద్రారెడ్డి గోగికారి చరణ్ నాగరాజు. నాని. శివ. సదీప్ రాజు. తదితరులు నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

# గత ప్రభుత్వ కంటే ప్రజల అభివృద్దే ధ్యేయంగా పాలన అందిస్తున్నాం

-ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి

-కాంగ్రెస్ ప్రభుత్వం హయాంలోనే పేదింటి ఆడ బిడ్డలకు న్యాయం

-92మంది లబ్ధిదారులకు కళ్యాణలక్ష్మీ, షాదీ ముబారక్ చెక్కులు పంపిణీ

నిడమనూరు,జనవరి 08(ప్రజాజ్యోతి):
గత ప్రభుత్వ కంటే ప్రజల అభివృద్దే ధ్యేయంగా పాలన అందిస్తున్నామని నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అన్నారు. పేదింటి ఆడ బిడ్డలకు కాంగ్రెస్ ప్రభుత్వం పెద్దన్న పాత్రలో నిలిచిందని ఎమ్మెల్యే జయవీర్ అన్నారు .మండల కేంద్రంలోని తహాశీల్దార్ కార్యాలయ ఎదుట



బుధవారం వివిధ గ్రామాలకు చెందిన 92మంది లబ్దిదారులకు ,త్రిపురారం మండలలిని పలు గ్రామాల్లో 72 మంది లబ్దీదారులకు ఒక్కొక్కరికి రూ. 1లక్ష 116లు చొప్పున కళ్యాణలక్ష్మీ,షాదీ ముబారక్ చెక్కులను నాగార్జునసాగర్ ఎమ్మెల్యే కుందూరు జయవీర్ రెడ్డి అందజేశారు. ఆయా మండలాల్లో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో ఎమ్మెల్యే మాట్లాడుతూ.. గత ప్రభుత్వం చేసిన తప్పుల వల్ల రాష్ట్రం ఆర్థిక పరిస్థితులను ఎదుర్కోంటున్న ప్రజా సంక్షేమ పథకాలను సకాలంలో అందజేస్తున్నామన్నారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు ఏవిదంగా అయితే గ్రామీణ ప్రాంతాలకు రోడ్లు వేసుకున్నామో అదేవిధంగా వచ్చే ఏడాది కాలంలో నూతన రోడ్ల నిర్మాణాలు పూర్తి చేస్తామన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంపై ప్రజలకు నమ్మకం ఏర్పడిందని ఆశాభావం వ్యక్తం చేశారు.గతంలో పేద ఆడబిడ్డల పెళ్లిళ్లు చేయాలంటే వారి తల్లితండ్రులు మెడలో పుస్తెలతాడులు తాకట్టుపెట్టి పెళ్లిళ్లు చేయాల్సిన పరిస్థితి ఉండేదన్నారు.తెలంగాణ సాధించుకున్న తర్వాత తల్లిదండ్రులకు ఆడపిల్లలు భారం కావొద్దు అని సీఎం రేవంత్ రెడ్డి మేనమామ రూపంలో కళ్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కుల ద్వారా 1లక్షల116 రూపాయలు కాంగ్రెస్ ప్రభుత్వం గతంలో పాలించిన ముఖ్యమంత్రులు పేద ప్రజల గురించి ఏనాడు ఆలోచించలేదు.గతంలో మంచినీళ్లు కావాలంటే బిందెలు ఎత్తుకొని కిలోమీటర్ల దూరం వెళ్ళాల్సిన పరిస్థితి ఉండేది.ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం పాలనలో ఆ ఇబ్బందులు లేకుండా ఇంటింటికి మిషన్ భగీరథ ద్వారా మంచినీళ్లు అందిస్తున్న నాయకుడు రేవంత్ రెడ్డి,కళ్యాణ లక్ష్మి, షాదీ ముబారక్, 2లక్షల రుణమాఫీ, మహిళలకు ఉచిత బస్సు,వ్యవసాయానికి ఉచిత 24 గంటల కరెంట్,ఇలాంటి పలు సంక్షేమ పథకాలు అమలు చేసిన ఘనత రేవంత్ రెడ్డి ఐదు ఏండ్లు అధికారమయేసరికి ప్రతిపక్ష నాయకులు అధికార దాహంతో చిల్లర మాటలు మాట్లాడుతున్నారు.రేవంత్ రెడ్డిని మీ చల్లని మనస్సుతో ఆశీర్వదిస్తే రాబోయే రోజుల్లో పేదల కోసం మరిన్ని సంక్షేమ





పథకాలు ప్రవేశపెడతారు.సీఎం రేవంత్ రెడ్డి తెలంగాణకు శ్రీరామరక్ష అని కొనియాడారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణయ్య, నిడమానూరు మార్కెట్ చైర్మన్,కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులుఅంకతి సత్యం, మాజీ జెడ్పీటిసి నందికొండ రామేశ్వరి మాట్టారెడ్డి, ,గిజ్యోతి శివమారయ్య యాదవ్, కొండా శ్రీనివాస్ రెడ్డి, చేకూరి వంశీ ,బొల్లం శ్రీనివాస్ యాదవ్, మేరెడ్డివెంకటరమణ,చెరక శ్రీనివాస్, గంగాధర్,మైసయ్య, మోసాల శ్రీను, ఉన్నం సత్యనారాయణ,పోలేరవి, శ్రీనివాస్,సంకూరి రాంబాబు, నాగేశ్వరరావు,తహశీల్దార్ కార్యాలయం సిబ్బంది ఆర్ఐ రాజిరెడ్డి,నవీన్,నాయకులు,కార్యకర్తలు, తదితరులు పాల్గొన్నారు.

## డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల వద్ద మౌలిక సదుపాయాలు కల్పించాలి

సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి

కొనసాగుతున్న రిలే నిరాహార దీక్షలు

నల్గొండ, జనవరి 8 (ప్రజా జ్యోతి)
నల్గొండ పట్టణంలో నిర్మించిన 552 డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర మౌలిక సదుపాయాలు కల్పించి వెంటనే లబ్ధిదారులకు స్వాధీనం చేయాలని సిపిఎం జిల్లా కార్యదర్శి తుమ్మల వీరారెడ్డి ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం పెదగడియారం సెంటర్లో డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధన కమిటీ ఆధ్వర్యంలో జరుగుతున్న రిలే నిరాహార దీక్షలు 3వరోజు కొనసాగాయి. దీక్షా శిబిరానికి హాజరైన వీరారెడ్డి మాట్లాడుతూ మొత్తం జిల్లా వ్యాప్తంగా బిఆర్ఎస్ పార్టీ హయాంలో ప్రతిష్టాత్మకంగా నిర్మాణం చేపట్టిన డబుల్ బెడ్ రూమ్ ఇళ్లను 8 సంవత్సరాలు గడుస్తున్న పేద ప్రజలకు ఇవ్వడానికి చేతులు రావడంలేదని విమర్శించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి సంవత్సరం గడుస్తున్న పేద ప్రజలను గుర్తించి వారికి డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు ఇవ్వడానికి, అటు నాయకులు, ఇటు అధికారులు చోద్యం చేస్తున్నారని ఆరోపించారు. మంజూరు చేసి ఇప్పటివరకు 3500 ఇండ్లు మాత్రమే వివిధ స్థాయిలో నిర్మాణం జరిగిందని పేర్కొన్నారు. నల్లగొండ పట్టణంలో 552 ఇల్లు నిర్మాణం చేసి నల్లగొండ పట్టణంలో లాటరీ ద్వారా గుర్తించిన పేదలకు ఇవ్వకుండా నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారని అన్నారు. డబల్ బెడ్ రూమ్ ఇండ్ల దగ్గర పెండింగ్లో ఉన్న పనులను వెంటనే పూర్తి చేసి జనవరి 26 నాటికి పంపిణీ చేయాలని డిమాండ్ చేశారు.

### డివైఎఫ్ఐ మద్దతు..

డబుల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనా కమిటీ చేస్తున్న రిలే నిరాహార దీక్షా శిబిరానికి డివైఎఫ్ఐ జిల్లా కార్యదర్శి మల్లం మహేష్, నలగొండ పట్టణ అధ్యక్ష కార్యదర్శులు పాలాది కార్తిక్, గుండాల నరేష్, ఉపాధ్యక్షులు



మహేష్ పాల్గొని మద్దతు ప్రకటించారు. ఈ కార్యక్రమంలో సిపిఎం పట్టణ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య, జిల్లా కమిటీ సభ్యులు ఎండి సలీం, పట్టణ కమిటీ సభ్యులు తుమ్మల పద్మ, అద్దంకి నరసింహ, పాక లింగయ్య, ఊట్కూరి మధుసూదన్ రెడ్డి, కోట్ల అశోక్ రెడ్డి, డబల్ బెడ్ రూమ్ ఇండ్ల సాధనా పోరాట కమిటీ కన్వీనర్ అవుట రవీందర్, కో కన్వీనర్ గంజి నాగరాజు, లబ్ధిదారులు సుజాత, నగీన, విజయలక్ష్మి, అన్నపూర్ణ, రజిత, కల్లూరు లక్ష్మి, సుల్తాన్ రవీంద్రమ్మ, శివకుమారి, ప్రభాకర్, యాదమ్మ తదితరులు పాల్గొన్నారు.

ప్రజాజ్యోతి
గురువారం, 09 జనవరి 2025

## ఆశలకు సర్వే పెండింగ్ డబ్బులు వెంటనే చెల్లించాలి

నల్గొండ, జనవరి 8 (ప్రజాజ్యోతి)
ప్రభుత్వం వివిధ సర్వేలు చేయించిన సందర్భంలో ఆశాలకు ఇస్తామన్న డబ్బులు వెంటనే ఇవ్వాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి దండంపల్లి సత్తయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. బుధవారం తెలంగాణ ఆశా వర్కర్స్ యూనియన్ (సిఐటియు) ఆధ్వర్యంలో జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయ సూపరిండెంట్ గోవిందు కు వినతి పత్రం ఇవ్వడం జరిగింది. ఈ సందర్భంగా



సత్తయ్య మాట్లాడుతూ గత సంవత్సరం లెప్రసీ, పల్స్ పోలియో సర్వేలు ప్రభుత్వ నిర్వహిస్తున్న వివిధ ఎగ్జామ్స్ సెంటర్ల దగ్గర డ్యూటీలకు డబ్బులు ఇస్తామని పనిచేయించుకొని ఇవ్వకుండా కాలయాపన చేస్తుందని ఆరోపించారు. అన్ని రకాల పెండింగ్ డబ్బులు ప్రభుత్వం చెల్లించే వరకు కొత్తగా ఎలాంటి సర్వేలు చెయ్యొద్దని యూనియన్ నిర్ణయించిందని దాని ప్రకారం అనేక మండలాల్లో సర్వేలు చేయకుండా ఆపామని తెలిపారు. అధికారులు ఒత్తిడి చేసి ఆశలను భయభ్రాంతులకు గురిచేసి సర్వేలు చేయాలని చెప్పడం సరికాదని అన్నారు. అధికారులు ప్రభుత్వానికి పెండింగ్ డబ్బులన్నీ చెల్లించాలని కోరకుండా ఆశాలను బెదిరింపులకు పాల్పడ వద్దని తెలిపారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా కమిటీ సభ్యులు అద్దంకి నరసింహ, నాయకులు అవుట రవీందర్, ఆశా వర్కర్స్ యూనియన్ నాయకులు ఎడవెల్లి ప్రేమలత, సిహెచ్ వీరభద్రమ్మ, ఎర్ర సౌజన్య తదితరులు పాల్గొన్నారు.

### నీటమునిగి వ్యవసాయ కూలీ మృతి

మిర్యాలగూడ, జనవరి 08,( ప్రజాజ్యోతి ):



మద్యం మత్తులో ప్రమాదవశాత్తు నీటిలో పడి మహిళా కూలి వెలిజాల యాదమ్మ ( 54 ) మృతి చెందిన సంఘటన బుధవారం మిర్యాలగూడ మండలంలోని రవీందర్ నగర్ - చిల్లాపూర్ గ్రామాల మధ్య చోటుచేసుకుంది. రూరల్ ఎస్సై లోకేష్ తెలిపిన వివరాల ప్రకారం పట్టణంలోని ప్రకాష్ నగర్ కు చెందిన మృతురాలు వరి నాట్లు వేసేందుకు కూలీల గుంపులో వచ్చి మధ్యాహ్న భోజన విరామ సమయంలో నీళ్లు తాగే క్రమంలో ముక్క రామ్మూర్తి బోర్ పంప్ వద్ద నీళ్లు తాగే క్రమంలో నీటిలో బోర్లా పడిపోవటంతో ఊపిరాడక చనిపోయినట్లు తెలిపారు. మృతురాలి కుమారుడు ఆంజనేయులు ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు ఎస్సై తెలిపారు.

## గురుకుల పాఠశాలలో ప్రవేశాలకు దరఖాస్తుల ఆహ్వానం

నిడమనూరు ,జనవరి 08,(ప్రజాజ్యోతి):
నిడమనూరు సాంఘీక సంక్షేమ గురుకుల పాఠశాలో 2024-25 విధ్యా సంవత్సరానికి సంబంధించి 4వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులు 5వ తరగతిలో చేరడానికి దరఖాస్తు చేసుకోవాలని ప్రిన్సిపాల్ ఉషారాణి బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. అలాగే 6వతరగతి- 9వ తరగతి వరకు ఖాళీ సీట్లకు దరఖాస్తు చేసుకోవచు అన్నారు. అప్లికేషన్ తేది జనవరి 30 కాగా అర్హత పరీక్ష ఫిబ్రవరి 23న పరీక్ష ఉంటుందని పేర్కొన్నారు.

# బ్రహ్మోత్సవాలకు కట్టుదిట్టమైన భద్రత

– బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అలసత్వం వద్దు

– చౌటుప్పల్ ఏసీపీ మధుసూదన్ రెడ్డి

చౌటుప్పల్ జనవరి 8 ( ప్రజా జ్యోతి )
శ్రీ ఆది మహా విష్ణు బ్రహ్మోత్సవాలకు వచ్చే భక్తుల ఎలాంటి ఇబ్బంది లేకుండా భారీ బందోబస్తు ఏర్పాటు చేస్తున్నామని చౌటుప్పల్ ఏసిపి



మధుసూదన్ రెడ్డి అన్నారు. బుధవారం దేవలమ్మ నాగారంలోని శ్రీ ఆది మహావిష్ణు దేవాలయం ను ఏసీపీ మధుసూదన్ రెడ్డి సిఐ మన్మధ కుమారు లు సందర్శించారు. అంతకు ముందు ఆలయ,ఉత్సవ సభ్యులు అర్చకులు ఏసీపీ మధుసూదన్ రెడ్డి, సీఐ మన్మద కుమార్ లకు ఘన స్వాగతం పలికారు. ఏసిపి మధుసూదన్ రెడ్డి సిఐ మన్మధ కుమారులు ఆలయంలో ప్రత్యేక పూజలు నిర్వహించారు. అనంతరం ఉత్తర ద్వార దర్శనం, కళ్యాణ వేడుకకు సంబందించిన వేదిక , విఐపీలు, ప్రజా ప్రతినిధులు భక్తులకు సంబంధించిన గ్యాలరీలు, వాహనాల పార్కింగ్ లను ఆయన



పరిశీలించారు. ఈ సందర్భంగా ఏసీపీ మాట్లాడుతూ బ్రహ్మోత్సవాల ఏర్పాట్లపై అలసత్వం వహించవద్దన్నారు. ఉత్సవాలలో ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా చూసుకోవాలని సీఐ మన్మధ కుమార్, ఆలయ, ఉత్సవ కమిటీ సభ్యులకు ఆయన సూచించారు.

# ఉద్యమకారులకు ఊతమివ్వండి

పెన్ పహాడ్ మండలం జనవరి 8 (ప్రజా జ్యోతి):
తెలంగాణ మలిదశ ఉద్యమకారుల అసమాన త్యాగాలతో ఏర్పడ్డ తెలంగాణ రాష్ట్రంలో ఉద్యమకారులకు సముచిత గౌరవంతో పాటు, కనీస సౌకర్యాలు కల్పించడం కోసం రాష్ట్ర మంత్రి చేయాలని బీసీ హక్కుల సాధన సమితి తెలంగాణ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి ధూళిపాళ ధనుంజయ నాయుడు ఉద్యమకారుడు రణపంగ సైదులువినమ్ర విజ్ఞప్తి చేశారు. బుధవారం నాడు సూర్యాపేట జిల్లా పెన్ పహాడ్ మండల కేంద్రంలో జేఏసీ ఆధ్వర్యంలో జరిగిన తెలంగాణ మలిదశ ఉద్యమకారులు పెన్ పహాడ్ మండలంలో అంబేద్కర్ విగ్రహానికి పూలమాల వేసిన అనంతరం వారు మాట్లాడుతూ, తెలంగాణ ఉద్యమకారులవి గొంతెమ్మ కోరికలు కావని, సుమారు 14 సంవత్సరాల పాటు ఇల్లు వాకిలి వదిలేసి తెలంగాణ ఉద్యమంలో మమేకమై కేసులపాలయ్యి జైలు పాలయ్యి తీవ్ర ఆర్థిక అనారోగ్య సమస్యలతో అల్లాడుతున్న వారి కోరికలను వారి సమస్యలను సానుకూలతతో ఆలోచన చేసి వారి సమస్యలను పరిష్కరించే దిశగా చర్యలు చేపట్టాలని వారు కోరారు. కార్యక్రమంలో తెలపాటి నరేష్, గండికోట ముత్తయ్య దాచేపల్లి సుధాకర్, పిడమర్తి అంజి, కొమ్రరాజు వెంకట్, వల్లం కొండ హరిబాబు



పరికె భరత్ పాల్గొన్నారు

### ఆటో డ్రైవర్లు ట్రాఫిక్ నిబంధనలు తప్పక పాటించాలి

చివ్వెంల ఎస్సై మహేశ్వర్

చివ్వెంల జనవరి 08(ప్రజా జ్యోతి): చివ్వెంల మండలం దురాజ్ పల్లి చౌరస్తాలో ట్రాఫిక్ నియమాలపై ఆటో డ్రైవర్లకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆటో డ్రైవర్లు ప్రతి ఒక్కరు డ్రైవింగ్ లైసెన్స్ కలిగి ఉండాలని అన్నారు. ప్రతిరోజు తమ వాహనాలు కండిషన్ చెక్ చేసుకోవాలని ప్రయాణికులను క్షేమంగా గమ్యస్థానాలకు చేర్చాలని అన్నారు. మద్యం సేవించి వాహనం నడపరాదని తక్కువ దూరం ఉన్న రాంగ్ రూట్లో ప్రయాణించవద్దని తెలిపారు ఆటోలు కెపాసిటీకి మించి ప్రయాణికులను ఎక్కించుకోవద్దని రోడ్డు మీద వెళుతున్నప్పుడు ఇతర వాహనదారులకు ఇబ్బందులు కలగకుండా డ్రైవింగ్ చేయాలన్నారు అతివేగం ప్రమాదకరమని జాతీయ రహదారిపై అప్రమత్తంగా ఉండాలన్నారు ప్రతి ఆటో కచ్చితంగా నెంబర్ ప్లేట్ కలిగి ఉండాలని వాహనాదారులకు తెలిపారు. ఈ అవగాహన కార్యక్రమంలో పలువురు ఆటో యజమానులు,డ్రైవర్లు తదితరులు పాల్గొన్నారు.



## ఘనంగా అయ్యప్ప స్వామి యిరుముడి మహెూత్సవం

పెన్ పహాడ్ జనవరి 8(ప్రజా జ్యోతి):
మండల పరిధిలోని ధూపహాడ్ గ్రామంలో అయ్యప్ప స్వామి మాల ధారణ దీక్ష పూర్తిచేసుకుని బుధవారం యిరుముడి



మహెూత్సవం కార్యక్రమం శ్రీ సీతారామచంద్ర , శివాలయం, దుర్గ భవాని దేవాలయంలో 13వ సారీ మాల ధారణ గురుస్వామి వెంకట్రావు కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా గురుస్వామి మాట్లాడుతూ అయ్యప్ప స్వామి మాల ధారణ చాలా పుణ్యఫలమని ఆ అయ్యప్ప స్వామి కరుణ కటాక్షం గ్రామ ప్రజలపై ఉండాలని ఆయన అన్నారు కార్యక్రమంలో మాలాధారణ స్వాములు గోపగాని సాయిలు స్వామి, అమ్మనబోయిన ఎర్రయ్య స్వామి, అభిమల్ల ఉపేందర్ స్వామి, రవి, నరేష్, గ్రామ ప్రజలు భక్తులు పాల్గొన్నారు.